విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల
గురువారం 01 మే 2025 8 పేజీలు

కడుపుకాలుతున్నా కనికరం లేదు

- రాష్ట్రంలో అన్నిరంగాల్లో కూటమి ప్రభుత్వం విఫలం
- సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకువెళతాం
- ధర లేక దిగాలుపడుతున్న పొగాకు రైతు
- ఒక్క హామీ అమలుకు నోచుకోలేదు
- రైతులకు అండగా వైసీపీ
- వైవీ సుబ్బారెడ్డి, బూచేపల్లి వెల్లడి
- పొగాకు వేలం కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర-మద్దిపాడు, నాగులుప్పలపాడు :

రైతన్నల కడుపుకాలుతున్నా కూటమి ప్రభుత్వం కనికరం లేకుండా చూస్తోందని రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో కళ్లుమూసుకొని పాలన చేస్తోందని, అన్ని శాఖల్లో విఫలం అయిందని తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని వెల్లంపల్లి గ్రామంలోని పొగాకు వేలంకేంద్రానికి వచ్చి అక్కడ పొగాకు కొనుగోళ్లు జరుగుతున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పొగాకు రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి మరీ ముఖ్యంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత పొగాకు రైతులే కాకుండా, వరి పండించిన రైతులు మిర్చి పంట వేసిన రైతులు శనగపంట వేసిన రైతులు చాలా కష్టాలు పడుతున్నారని, కూటమి ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో వైఫల్యం చెందినందువలన రైతులు నష్టపోతున్నారని అన్నారు. పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు పొగాకు మిగతా 2లో ...

మోదీ అమరావతి పర్యటన విజయవంతం చేద్దాం

మంత్రులు కొలుసు, అనగాని, గొట్టిపాటి

విశాలాంధ్ర - బాపట్ల : మే 2వ తేదీన అమరావతి పునః ప్రారంభోత్సవం సందర్భంగా జరగనున్న ప్రధాని మోదీ సభకు ఏర్పాట్లపై తాడేపల్లిలో బాపట్ల జిల్లా ఇంఛార్జీ మంత్రి కొలుసు పార్థసారధి, జిల్లా మంత్రులు అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల జిల్లా జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ బాబు, ఎంపీ టి.క్రిష్ణప్రసాద్, పర్చూరు, వేమూరు, బాపట్ల, చీరాల ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, నక్కా ఆనందబాబు, వేగేశన నరేంద్రవర్మ, మాల కొండయ్య, బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబుతో పాటు కూటమి ముఖ్యనేతలతో సమావేశమైయ్యారు. ప్రధాని మోడీ సభకు విజయవంతం కోసం బాపట్ల జిల్లా నుండి ప్రజలు పెద్ద మిగతా 2లో ...

రోజుకో మలుపు

- అవిశ్వాసం దిశగా చీరాల మునిసిపల్
- టీడీపీలో చేరిన జంజనం
- చక్రం తిప్పుతున్న ఎమ్మెల్యే కొండయ్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ :

చీరాల మునిసిపల్ రాజకీయం రోజుకో మలుపు తిరుగుతోంది. చీరాల మున్సిపల్ కౌన్సిల్‌లో 33 వార్డులు ఉండగా గత ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఒక్క వార్డు గెలుచుకుంది. మిగిలినవి వైకాపా, ఆమంచి వర్గాలు పంచుకున్నాయి. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో వైకాపా ఘోర ఓటమి చెంది తెదేపా, భాజపా, జనసేన పార్టీల కూటమి ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు మునిసిపల్ కౌన్సిల్‌లు కూటమి తరపున అవిశ్వాసాలు ప్రతిపాదించి మునిసిపల్ కౌన్సిల్‌లో అధికారంలోకి వచ్చాయి. చీరాలలో కూడా పలువురు వైకాపా కౌన్సిలర్లు కూటమికి జై కొడుతూ

తెదేపాలోకి వలస వెళ్లారు. ఒక వార్డు కౌన్సిలర్ నుండి అవిశ్వాసం ప్రతిపాదించే సంఖ్యకు దగ్గరగా 17 మంది కౌన్సిలర్‌లు తెదేపాలో చేరారు. ఆమంచి వర్గంలోని ఐదుగురు కౌన్సిలర్‌లు మొత్తం 22 మంది బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళిని కలిసి మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాసం ప్రతిపాదించారు. అందుకు అనుగుణంగా మే నెల 14వ తేదీ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించడానికి కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు. ఇప్పటి వరకు మున్సిపల్ చైర్మన్ వైకాపాకు చెందిన వ్యక్తి ఉండటం మిగతా 2లో ...

మాదక ద్రవ్యాలు, మత్తు పదార్ధాలు నివారిద్దాం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు

: జిల్లాలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్ధాల నివారణకు, ప్రతీఒక్కరికీ అవగాహన కల్పించడమే ఏకైక మార్గమని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. డ్రగ్స్ వినియోగంవల్ల కలిగే దుష్ఫలితాలను పెద్ద ఎత్తున వివరించడమే కాకుండా, జిల్లాలో పూర్తిస్థాయి నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన జిల్లా స్థాయి నార్కోటిక్స్ కంట్రోల్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ,

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

జిల్లాలో డ్రగ్స్‌ను పూర్తి స్థాయిలో నివారించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్ధాల నివారణకు, ప్రతీఒక్కరికీ అవగాహన కల్పించడమే ఏకైక మార్గమని అందులో భాగంగా ప్రతీ విద్యాసంస్థలో అవగాహనా కార్యక్రమాలను విస్తృతం చేయాలన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి అన్ని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో ఈగిల్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఔషద నియంత్రాణాధికారులు సంయుక్తంగా మందుల షాపులను తనిఖీ చేయాలని మిగతా 2లో ...

పేదలకు అండ ఎర్రజెండా

3లో

ఉగ్రవాద దుశ్చర్యలకు నిరసన

2లో

విశాలాంధ్ర epaper.visalaandhra.com గురువారం 01 । మే । 2025

రోజుకో మలుపు

(మొదటిపేజీ తరువాయి)

ఆయనకు వెన్నుదన్నుగా మాజీ శాసన సభ్యులు కరణం బలరాం, సమన్వయకర్త కరణం వెంకటేష్‌లు ఉండటం ఈ విషయమై ఏం చేస్తారోనని ప్రజలు ఆసక్తిగా గమనిస్తు ఉన్నారు. ఇటువంటి తరుణంలో చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య వెనుక ఉండి నిశ్శబ్దంగా చక్రం తిప్పినట్లు కనిపిస్తున్నది. చీరాల మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిసి శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. ఇక వైకాపాలో మిగిలిన కౌన్సిలర్ ల పరిస్థితి ఏమిటో రానున్న కొద్ది రోజులలో తేలనున్నది. మునిసిపల్ కౌన్సిల్ అధికార తెలుగుదేశం పార్టీ పరమైతే చీరాల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తిరుగులేని స్థానంలో నిలవనున్నది. రోజుకో మలుపు తిరుగుతున్న మునిసిపల్ రాజకీయం ప్రజల్లో ఆసక్తిని పెంచుతూ చర్చనీయాంశంగా మారింది.

నివారిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశించారు. డ్రగ్స్ వినియోగం, రవాణాపై నిఘాను పెంచి, అరికట్టేందుకు మరింత సమర్ధవంతంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదులు చేసేందుకు ఏర్పాటు చేసిన 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. విద్యార్థులతోపాటుగా వివిధ వర్గాల్లో విస్తృతంగా అవగాహన కల్పించడం ద్వారా జిల్లాలో డ్రగ్స్ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టడం సాధ్యపడుతుందని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ, జిల్లాలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలను అరికట్టడానికి తీసుకున్న చర్యలను వివరించారు. జిల్లాలో ఎక్కడా గంజాయి పంట సాగు జరగడం లేదని తెలిపారు. జిల్లా మీదుగా రవాణా జరుగుతోందని, దీనిని అరికట్టేందుకు పటిష్టమైన చర్యలను తీసుకున్నామని చెప్పారు. నమోదు చేసిన కేసుల సంఖ్యే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడా గంజాయి, డ్రగ్స్ వినియోగం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. డ్రగ్స్ సరఫరా, వినియోగం కూడా శిక్షార్హమేనని, గంజాయి, డ్రగ్స్ వినియోగం కలిగే దుష్ప్రభావాలపై పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఇతర ప్రాంతాల నుండి మైనింగ్ పనుల కొరకు ఇతర ప్రాంతాల నుండి కూలీలు జిల్లా కు వస్తుంటారని, సంబంధిత పరిశ్రమల యాజమాన్యం వారిని సమన్వయము చేసుకొని కూలీల పై నిఘా ఉండేలా మైనింగ్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. డ్రగ్స్ వినియోగం, సరఫరాకు సంబంధించి 283 మందిని గుర్తించడం జరిగిందన్నారు. కళాశాలల్లో ఈగిల్ టీమ్‌లు, డ్రాప్ బాక్సులను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మత్తుపదార్థాల వినియోగాన్ని మాన్పించేందుకు జిల్లాలో డీ అడిక్షన్ సెంటర్‌ను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతోనే పూర్తి స్థాయిలో డ్రగ్స్‌ను అరికట్టవచ్చునని ఎస్‌పి సూచించారు. ప్రభుత్వ ప్రైవేట్ హాస్టళ్లనందు డ్రగ్స్ వినియోగం జరగకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. స్కూల్స్, కాలేజ్, హాస్టల్స్, దాబాలలో, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజ్ లలో బోర్డులు.. మత్తు పదార్థాల నివారించే చర్యలపై పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం డ్రగ్స్ నియంత్రణ పై రూపొందించిన బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వర రావు, మార్కాపురం సబ్ కలెక్టర్ శ్రీ సహదీత్ వెంకట త్రివినాగ్ డిఆర్ఓ చిన ఓబులేసు ఆర్ డి ఓ లక్ష్మీ ప్రసన్న, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.జమున పాల్గొన్నారు.

విజయవంతం చేద్దాం

(మొదటిపేజీ తరువాయి)

ఎత్తున తరలిరావాలని చర్చించారు.. సభకు వచ్చే ప్రజలకు రవాణా, ఆహారం, మంచినీరు సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పార్టీ నాయకులు ,కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధనరెడ్డి, జనసేన నాయకులు గాదె వెంకటేశ్వరరావు, ఆమంచి స్వాములు తదితరులున్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : కొత్తపట్నం మండలంలో ప్రకృతి వ్యవసాయాన్ని మరింతగా ప్రోత్సహించాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కొత్తపట్నం మండలంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా విస్తృతంగా పర్యటించారు. తొలుత కలెక్టర్ తమీమ్ అన్సారియా, కొత్తపట్నం మండలం రంగాయపాలెంలోని కృష్ణం వెంకటరావు డెయిరీ ఫారంను సందర్శించి, పాడి రైతులకు సబ్సిడీతో మేత విత్తనాలను, దాణా పంపిణీ చేయడం జరిగింది. డెయిరీ ఫారం ఏర్పాటుకు ఎంత ఖర్చయింది, డెయిరీ నిర్వహణకు నెలకు ఎంత ఖర్చవుతుంది, ఆదాయం ఎంత వస్తుంది తదితర విషయాలను జిల్లా కలెక్టర్, డెయిరీ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ డెయిరీ ఫాం ఏర్పాటుకు 25 లక్షల రూపాయలు రుణం తీసుకోవడం జరిగిందని, డెయిరీ ఫాం లో 32 ఆవులు ఉన్నాయని, వీటి వలన సుమారు రోజుకు 400 నుండి 500 లీటర్ల వరకు పాలు వస్తున్నదని డెయిరీ ఫాం నిర్వాహకులు చెప్పడం జరిగింది. నెలకు కూలీలు, నిర్వహణకు, దాణాకు, ఈఎంఐ తదితర ఖర్చులు పోను నెలకు సుమారు లక్ష రూపాయల నుండి ఒకటిన్నర లక్ష ఆదాయం వస్తుందని డెయిరీ నిర్వహకులు వివరించడం జరిగింది. గతంలో లీటరుకు 40 రూపాయలు వచ్చేదని, నేడు 37 రూపాయలు మాత్రమే తున్నదని, 40 రూపాయలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్, కొత్తపట్నం డిడికాలనీలో రైతు పి. వెంకటేశ్వర్లు సంబంధించి ప్రకృతి వ్యవసాయంతో సాగుచేస్తున్న వేరుశనగ పొలాన్ని సందర్శించి రైతుతో మాట్లాడటం జరిగింది. ప్రస్తుతం వేరుశనగ పంటతో పాటు అంతర పంటలుగా పొద్దుతిరుగుడు, బెండకాయ, క్లస్టర్ బీన్ సాగుచేయడం జరుగుచున్నదని, గతంలో ఎకరాకు సుమారు 55 వేల రూపాయలు ఖర్చు అయ్యేదని, ఖర్చులు పోను ఆదాయం ఎకరాకు సుమారు 15 వేల రూపాయలు వచ్చేదని, నేడు ప్రకృతి వ్యవసాయంతో పాటు అంతర పంటల సాగు వలన ఖర్చు ఎకరాకు 40 వేల రూపాయలు మాత్రమే ఖర్చు అగుచున్నదని, ఖర్చులు పోను సుమారు 25 వేల రూపాయల దాకా ఆదాయం వస్తున్నదని తెలిపారు.

ఉగ్రవాద దుశ్చర్యలకు నిరసన

విశాలాంధ్ర-మార్కాపురం : జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకుల పై ఇటీవల ఉగ్రవాదులు జరిపిన దుశ్చర్యలను ఖండిస్తూ బిసి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ ఆధ్వర్యంలో హిందూ ,ముస్లిం, క్రిస్టియన్ సోదరులతో బుధవారం పట్టణంలో శాంతి ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా పి ఎల్ పి యాదవ్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపంగా ఉన్న భారత్ ను విచ్ఛిన్నం చేసేందుకే పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు అమాయకులపై కాల్పులు జరిపి హత్య చేయడం అమానుషమని అన్నారు. ఈ దాడికి పాల్పడిన ఉగ్ర ముకలపై కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గతంలో పాక్ అనేక సందర్భాల్లో భారత్ పై కాలు దువ్వడం, తిరిగి తోక ముడుచుకొని కూర్చోవడం అలవాటేనని విమర్శించారు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న దేశాల్లో పాక్ ఒకటని, ఇటువంటి పాకిస్తాన్ ను అంతర్జాతీయ సమాజం బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ ముందుగా ఆ దేశంలో మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజల బాగోగులు చూడాలని పి ఎల్ పి యాదవ్ హితవు పలికారు. బిసి భవన్ నుండి బయలు దేరిన కొవ్వొత్తుల ర్యాలీ పాత బస్టాండ్ లోని గాంధీ పార్క్ వద్దకు చేరుకున్న అనంతరం పహల్గామ్ ఘటనలో మృతి చెందిన 26 మంది అమర వీరులకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎన్ వి. రమణ,నియోజక వర్గ బీజేపీ ఇన్చార్జి పీవీ కృష్ణారావు,ప్రముఖ సామాజిక ఉద్యమకారులు ఎస్కే నజీర్ అహ్మద్, క్రిస్టియన్ అసోసియేషన్ నాయకులు జోబు దానం,రాజ్ కుమార్,కార్మిక నాయకులు షాబుద్దీన్, బిసి సంక్షేమ సంఘం నాయకులు ఇ.రంగస్వామి గౌడ్, ఆర్ టి సి యూనియన్ నాయకులు చేతుల శ్రీనివాసులు, నాయక్, మెట్ల చెంచయ్య యాదవ్, బుర్రి వెంకటేశ్వర్లు, అల్లం శ్రీనివాస్,టి పి వెంకటేశ్వర్లు, రంగనాయకులు,లక్ష్మీ నారాయణ , బత్తుల పెద్ద అల్లూరయ్యతో పాటు పలువురు పాస్టర్లు, మత పెద్దలు పాల్గొన్నారు.

కనికరం లేదు..

(మొదటిపేజీ తరువాయి)

రైతులు పడుతున్న కష్టాలను గత సంవత్సరం పొగాకు కొనుగోళ్లు ఏవిధంగా జరిగాయి, ప్రస్తుతం ఏవిధంగా జరుగుతున్నాయి అన్న అంశాలను రైతులతో మాట్లాడి తెలుసుకోవడానికే వెల్లంపల్లి వేలం కేంద్రానికి రావడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు కోస్తా జిల్లాలలో వరి పంట వేసిన రైతులు కానీ, ప్రతి పంట వేసిన రైతులు గానీ మిర్చి రైతులు కాని పొగాకు పంట వేసిన రైతులు కానీ కందిపంట వేసిన రైతులు కాని ఏ ఒక్కరూ ప్రశాంతంగా లేరని అన్నారు. ఏ పంటకు గిట్టుబాటు ధర రాకపోగా ఆదుకోవాల్సిన కూటమి ప్రభుత్వం రైతులను గాలికి వదిలివేసిందన్నారు. ఈపరిస్థితులలో ఆయా పంటల రైతులు ఆత్మహత్యలు చేసుకునేపరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన అన్నారు. ఈక్రమంలో ప్రకాశం గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలలో పొగాకు పంట వేసిన రైతులకు ఆదే పరిస్థితి వచ్చిందని అన్నారు. ఆందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన నిలిచి కూటమి ప్రభుత్వం కళ్లు తెలిపించి పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు తమ పార్టీ నిచిందన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా ప్రతి పక్షంలో ఉన్నా ఎప్పుడూ రైతుల పక్షాన నిలుస్తుందని ఆయన తెలిపారు.. ఈ సంవత్సరం పొగాకు పంట దిగుబడి150 మిలియన కేజీల పొగాకు పంట పండిందని ఈ రోజుకు ఒక్కమిలియన్ కేజీలు కూడా కంపెనీలు కొనని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. గత సంవత్సరం కేజీ పొగాకు ధర 360 రూపాయలుఉంటే ఈ సంవత్సరం కేవలం250 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ఒక్క ఎకరా పొగాకు పంటకు షుమారుగా రెండున్నర నుండి మూడు లక్షల రూపాయల వరకు ఖర్చులు అవుతాయని కౌలుకు తీసుకున్న రైతుకైతే.మరో యాభైవేల రూపాయలు ఆదనంగా అవుతాయని అన్నారు. ఈసంవత్సరం అకాల వర్షాల కారణంగా పంట దిగుబడి తగ్గిపోవడం క్వాలిటీ లేకపోవడం వంటి పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు.గత వైయస్ఆర్‌పీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్న వైయస్ జగన్మోహనరెడ్డి 2021-22 సంవత్సరంలో పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి రైతుల పక్షాన నిలబడి మార్క్ ఫెడ్ను రంగంలోకి దింపి రైతులకు గిట్టుబాటు ధర కల్పించారని అన్నారు. రాష్ట్ర చరిత్రలు ఇలా రైతులకు ఆదుకున్న ప్రభుత్వం ఏదైనా ఉందా అంటూ ప్రశ్నించారు. రైతులకు వెన్నెముకగా నిలిచిన ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహనరెడ్డికే ఆ స్థానం దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వంలో పొగాకు రైతులకే కాదు ఏరైతుకు కూడా న్యాయం జరిగే పరిస్థితి లేదన్నారు. గత ప్రభుత్వంలో వైయస్సార్ ఫ సల్ బీమా పథకం ద్వారా భీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించిందని తద్వారా పంట నష్టపోయిన రైతులకు భీమా పథకం ద్వారా ప్రతి రైతుకు వారి ఖాతాలలో పంట నష్ట పరిహారం అందించిన పరిస్థితి ఉందని, ఈ సారి కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రీమియం కట్టకుండా వదిలివేసిందని రైతులే ప్రీమియం కట్టకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రీమియం కట్టకుండా ఏగవేసిందని అన్నారు. ఇటువంటి రైతు సమస్యలపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహనరెడ్డితో చర్చిస్తామన్నారు. కూటమి ప్రభుత్వాన్ని ఒక్కటే డిమాండ్ చేస్తున్నామని గతంలో వైయస్ఆర్‌పీపీ ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా పొగాకురైతులను ఆదుకుందో అదే విధంగా కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలన్నారు. తక్షణమే యుద్ధ ప్రాతిపదికన రైతులను ఆదుకునే ప్రయత్నాలు కూటమి ప్రభుత్వం.. చేయాలని అన్నారు. వైయస్ఆర్‌పీపీ ప్రభుత్వంలో వైయస్ జగన్మోహనరెడ్డి అన్నిరకాల పంటలకు మద్దతు ధర ఇవ్వడానికి మూడువేల కోట్ల రూపాయలు స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతులను ఆదుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వ ఇప్పటికైన కళ్లు తెరిచి రైతులు నష్టపోకుండా, ఆత్మహత్యలు చేసుకోకుండా రైతులకు గిటుబాటు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోతే వచ్చే పదిహేను రోజులలో వైయస్ఆర్‌పీపీ తరపున రైతులకు గిట్టుబాటు ధరలకోసం పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు అవసరమైతే పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డికూడా పొగాకు రైతులకు భరోసా కల్పించేవిధంగా వారి తరపున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అప్పటికి కూడా ఈ ప్రభుత్వం కళ్లు తెరవకపోతే కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావడానికి ప్రతిపక్షంగా తాము ప్రయత్నిస్తామన్నారు.. మరీ ముఖ్యంగా కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు ఉన్నాయన్నారు. వారి తరపున కూడా పోరాడతామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు దర్శి శాసన సభ్యుడు బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జిల్లా జడ్పీ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్ఛార్జి మేరుగ నాగార్జున, మాజీ మంత్రి కొండెపి నియోజకవర్గ ఇన్ఛార్జి ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఇన్చార్జి చుండూరి రవిబాబు, కనిగిరి ఇన్ఛార్జి దద్దాల నారాయణ, గిద్దలూరు ఇన్ఛార్జి మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకుడు. బత్తుల బ్రహ్మానందరెడ్డి, 'రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకరావు, వైస్ఆర్‌సీపీ రాష్ట్ర రైతు విభాగం ఉపాధ్యక్షుడు మారెడ్డి సుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న నాగులుప్పలపాడు మండల ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండ ఎర్రజెండా

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్ నారాయణ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ నిత్యం పోరాటాలు చేస్తున్న పార్టీ ఎర్రజెండా ఒక్కటే అని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్ నారాయణ అన్నారు. స్థానిక సిఎస్పురం మండలంలోని బెల్లంకొండ కాలేజీలో సిఎస్పురం మండల 6వ మహాసభ సవరం రమేష్, ఎస్ కే వై మౌలాలి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ హాజరై మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు అండదండగా ఉంటూ అనేక పోరాటాలు చేసిన ఘన చరిత్ర సీపీఐకి ఉందని, సీపీఐ100 సంవత్సరాల పూర్తి చేసుకోబోతున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ఘనంగా కొనియాడారు. ఈనాడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఓట్ల కోసం అనేక హామీలను ఇచ్చి, సుమారు 11 నెలలు కావస్తున్న ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని దుయ్యపట్టారు. వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు పరచాలని కోరారు. పార్టీ శాఖ మండల నియోజకవర్గ మహాసభ పూర్తి చేసుకొని జిల్లా మహాసభలు జూన్‌లో జరుగుతాయని, అలాగే 100 సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో మొట్టమొదటిసారిగా ఒంగోలులో రాష్ట్ర మహాసభలు జరగబోతున్నాయని వాటిని జయప్రదం చేయటానికి యావత్ ప్రజానీకం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్, సయ్యద్ మౌలాలి మాట్లాడుతూ సిఎస్పురం మండలంలో వేల ఎకరాల భూములు ఉన్నాయి కానీ వాటిని భూస్వాములు పేదలకు దక్కకుండా వారు అనుభవిస్తున్నారని వెంటనే పేదలకు ఇళ్ల స్థలాలు భూములు ఇవ్వాలని సీపీఐ అనేక సంవత్సరాల నుండి పోరాటాలు నిర్వహిస్తుందని, పోరాటాలలో ప్రజలు ముందుండాలని పిలుపునిచ్చారు. అలాగే కనిగిరి నియోజకవర్గ మహాసభ మే 28వ తేదీ సిఎస్పురం జరుగుతుందని దానిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.ప్రభాకర్, సిఎస్పురం మండల కార్యదర్శి ఎస్కేవై పెద్ద మస్తాన్, సహాయ కార్యదర్శి రమేష్ నరసింహులు వెంకట కొండయ్య మౌలాలి పాల్గొన్నారు.

నూతన సమితి ఎన్నిక :

అనంతరం సిఎస్పురం నూతన మండల కార్యదర్శిగా ఎస్ కే వై పెద్ద మస్తాన్, సహాయ కార్యదర్శులుగా నరసింహులు, ఎస్ కే వై మౌలాలి, సిఎస్పురం టౌన్ కార్యదర్శిగా సవరం రమేష్, సహాయ కార్యదర్శిగా ఎస్.కె నాయబ్ రసూల్‌ను ఎన్నుకోవడం జరిగిందని ఎంఎల్ నారాయణ తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - తాళ్లూరు: ప్రజల దాహార్తిని తీర్చేందుకు పంచాయితీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించటం అభినందనీయ మని ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు అన్నారు. తాళ్లూరు బస్టాండ్ కూడలిలో నాగయ్య కాంప్లెక్స్ వద్ద బుధవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. చల్లటి మినరల్ వాటర్, మజ్జిగను పంపిణీ చేసారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు, జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి, సర్పంచి మేకల చార్లెస్ సర్జన్, ఎంపీడీఓ దార హనుమంత రావు,టిడిపి మండల అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబులు రెడ్డి, టిడిపి నాయకులు మానం రమేష్, శాగం కొండా రెడ్డి, మేడగం వెంకటేశ్వర్ రెడ్డి, తూము శివ నాగి రెడ్డి, ఇడమకంటి వెంకటేశ్వర్ రెడ్డి, కైపు రామ కోటి రెడ్డి, చందన, నాగార్జున రెడ్డి, వెంకట రెడ్డి, క్రిష్టా రెడ్డి, రామయ్య, సుజాత, గ్రామకార్యదర్శి ఇడమకంటి వెంకట రమణా రెడ్డి, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ VIIవ అడిషనల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి : ఒంగోలు

CNR No : APPR000028032023

ARBEP No. 228/2023

పిటీషన్ :
మహీంద్ర ఫైనాన్స్,
రిజిష్టర్ ఆఫీస్ : గేట్‌వే బిల్డింగ్, అపోలో బందర్, ముంబై- 400001. .... పిటీషనర్స్/ జేడీఆర్

మరియు

1. షేక్ గౌస్ బాషా (రుణగ్రహీత)
ఆఫీసు అడ్రస్ : 45/1/15, నారాయణ స్కూలు, కె.పి.బస్ స్టాండ్ రోడ్డు, ఒంగోలు - 523001
రెసిడెన్స్ అడ్రస్ : 2-389-35-1, బిలాల్ నగరం, ఒంగోలు - 523001
2. షేక్ సల్మా (సహ రుణగ్రహీత)
రెసిడెన్స్ అడ్రస్ : 2-389-35-1, బిలాల్ నగరం, ఒంగోలు - 523001 ... రెస్పాండెంట్స్ / జేడీఆర్స్

నోటీసు

టు :
1. షేక్ గౌస్ బాషా, 2. షేక్ సల్మా
ఎగ్జిక్యూషన్ ప్రొసిడింగ్స్ క్రింద స్థిరాస్తి కోసం **జేడీఆర్ 1** కి వ్యతిరేకంగా పిటీషనర్/ డిహెచ్ఆర్ పైన పేర్కొన్న కేసును నమోదు చేశారు. **ది. 07-07-2025**న మీరు హాజరు కావాలని ఆరోజుకి వాయిదా వేయడం జరిగింది. కాబట్టి మీరు పైన పేర్కొన్న తేదీన వ్యక్తిగతంగా కానీ, అడ్వకేట్ ద్వారా కానీ **ఉదయం 10.30** ని॥లకు పేర్కొన్న గౌరవనీయులైన కోర్టువారి ముందు హాజరు కావాలని అభ్యర్థించడమైనది. లేనిపక్షంలో మీ పరోక్షంగా ఈ అంశంపై ఒక నిర్ణయం తీసుకోబడుతుంది.

(కోర్టువారి ఉత్తర్వులతో)

సంగా విజయ కుమారి
కౌన్సిల్ ఫర్ ది పిటీషనర్/ డీహెచ్ఆర్
అడ్వకేట్, ఒంగోలు
సెల్ : **9440381887**

భూసార పరీక్షలతో బహుళ ప్రయోజనాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : భూసార పరీక్షలతో పంట సాగులో బహుళ ప్రయోజనాలు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అన్నారు. మండలంలోని పులిపాడు, ఉల్లగల్లు గ్రామాలలో బుధవారం భూసార పరీక్షల కొరకు మట్టి నమూనాలను రైతు సేవా కేంద్ర సిబ్బంది సేకరించారు. మండలంలోని 17 రైతు సేవ కేంద్రాలలో 935 మట్టి నమూనాలను సేకరించేందుకు ప్రణాళికలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూమి యొక్క పోషక విలువలు తెలుసుకొని వాటి ఆధారంగా ఎరువులు వేసుకొని పంటను తెలుసుకొని సాగు చేసుకోవాలని తెలియజేశారు. మట్టి నమూనా పరీక్షించేందుకు నిర్దేశించిన యాప్‌లో నమోదు చేసుకున్న రైతులు భూసార పరీక్షల ఆధారంగా ప్రభుత్వం వారు సూక్ష్మ పోషకాలను రాయితీపై అందజేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వేమూరి శ్రీ కీర్తి, వీఏఏలు ఆంజనేయులు, క్రాంతి రత్న, రైతులు పాల్గొన్నారు.

స్కూల్ కమిటీ తీర్మానాలను పరిగణించాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : పాఠశాల విద్యా కమిటీ సభ్యులు సుదీర్ఘంగా చర్చించి పాఠశాల అవసరాలు, పిల్లల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మండలంలో ఉన్నటువంటి ఆరు ప్రాథమికోన్నత పాఠశాలలను అలాగే కొనసాగించాలని తీర్మానించారని ఆ తీర్మానాల మేరకు మండలంలో ఉన్న ఆరు యుపి స్కూల్స్ ఉన్నవి ఉన్నట్లుగా కొనసాగించేటట్లు చర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ సిఎస్పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు జేవీఎస్ ఆనందబాబు జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. పాఠశాల అవసరాల నేపథ్యం పాఠశాల యొక్క స్థితిగతులలో స్కూల్ కమిటీ కీలకమైన పాత్ర వహిస్తుందని అలాంటి స్కూల్ కమిటీలు ఇచ్చిన తీర్మానాలను పక్కనపెట్టి యూపీ స్కూల్స్ డీ గ్రేడ్ చేయడం సరికాదని ఇప్పటికైనా అధికారులు స్పందించి మారుమూల ప్రాంతమైన సిఎస్పురం మండలంలోని ఆరు యూపీ పాఠశాలలను కొనసాగించాలని, జిల్లాలో కొనసాగిస్తున్నటువంటి ప్రాథమిక ఉన్నత పాఠశాలల నిబంధనలను మేరకే ఈ పాఠశాలలను కూడా కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. స్కూల్ కమిటీ తీర్మానాల మార్పు కొరకు ప్రధానోపాధ్యాయులపై ఒత్తిడి తీసుకురావద్దని కూడా వారు విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర-దొనకొండ: రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం జరిగింది. 108 సిబ్బంది తెలిపిన వివరాల మేరకు... మండలంలోని పడమర వెంకటాపురం గ్రామానికి చెందిన ఆర్.వెంకటసుబ్బమ్మ సొంత పని మీద బంధువుల ద్విచక్ర వాహనం వెనుక కూర్చుని మంగినపూడి గ్రామానికి వెళ్తుండగా అదుపుతప్పి కింద పడిపోయింది. ఈ ఘటనలో సుబ్బమ్మ కుడి కాలు విరిగింది. సమాచారం మేరకు 108 సిబ్బంది ఈఎంటీ పి.వెలుగొండయ్య, పైలట్ యం.ప్రసాదరావు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం నిమిత్తం వినుకొండ ప్రవేటు వైద్యశాలకు తరలించారు. డీయం విజయ్‌కుమార్, ఓఈఈ రాజేంద్రప్రసాద్ సిబ్బందిని అభినందించారు.

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్,
కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5,
టి.వి. రోడ్డు, కొట్టయమ్, కేరళ-686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిష్టరు లెటర్స్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.

బంగారం వేలం వేయు స్థలం : **వేలం వేయు బంగారం వివరములు :**

ప్రకాశం పరిధి : కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం. 9-416/419, 1వ అంతస్తు, ఎన్ఆర్‌టి రోడ్, ఎపిఎస్ఆర్‌టిసి బస్టాండ్, అద్దంకి, ప్రకాశం జిల్లా, ఎ.పి. ఫోన్: 08593-22322, **తేది: 19-05-2025 ఉదయం 9:30 గంటలకు**

అద్దంకి : 16547 16579 16615 16664 16674 16683 16968 16969 17111 17118 17119 17126 17139 17220 17367 18176 18374 18382 18440 18453 18461 18468 18503 18516 18534 18565 18567 18571 18593 18595 18608 18609 18654 18684 18685 18688 18708 18718 18726 18734 18740 18778 18790 18798 18800 18822 18826 18856 18865 18881 18951 18952 18960 18962 18971 18987 18993 19001 19050 19068 19099 19106 19143 19189 19238 19287 19382 19405 19417 19419 19560 19570 19572 19587. **కందుకూరు :** 2803 3170 5714 5722 5752 5754 5755 5758 5773 5778 5784 5788 5789 5839 5840 5868 5915 5934 6032 6047 6091 6398 6574 6588 6590 6602 6608 6609 6610 6624 6684 6689 6690 6695 6727 6737 6740 6742 6743 6745 6746 6747 6752 6753 6757 6758 6770 6771 6772 6774 6790 6791 6802 6835 6901 6934 6942 6948 6959 6963 6984 6985 6986. **మార్కాపూర్ :** 13382 13396 13459 13469 13470 13471 13479 13485 13600 13624 13652 13806 13819 13853 14592 14624 14633 14681 14754 14873 14917 14983 15018 15020 15021 15023 15034 15045 15096 15132 15241 15273 15286 15344 15366. **ఒంగోలు :** 9895 10021 10094 10215 10328 10345 10354 10362 10470 10492 10540 10552 10691 10750 11432 11437 11472 11481 11602 11659 11677 11707 11735 11749 12070 12078. **ఒంగోలు-2 :** 14358 14380 14388 14391 14445 14464 14551 14555 14628 14629 14771 14774 14908 14911 14952 14968 15009 15011 15086 15880 16052 16088 16098 16111 16116 16146 16148 16155 16159 16172 16187 16189 16208 16212 16220 16254 16261 16281 16308 16357 16385 16409 16477 16484 16509 16539 16541 16590 16594 16618 16659 16664 16733 16743 16752 16764 16765.

నోట్: 1) వేలంలో పాల్గొనదలచినారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరుపైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. 11. గం. లోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు, లే రెసిడెన్స్ ప్రూఫ్ కచ్చితంగా తీసుకుని రావాలి. లిస్ట్‌లో వున్న మొత్తం బంగారం చెప్పినరోజు వేలం వెయ్యకపోతే మరుసటి రోజు ఆఫీసు పనిచేయు వేళల్లో బంగారు వేలం వేయడానికి, వేలం సమయాన్ని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం అదేరోజు కట్టాలి. ఒక వారం రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేది, స్థలం మార్చుటకు కంపెని వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం **18-05-2025**వ తేదీ లోపు సంప్రదించగలరు. ఫోన్ : **0866-2435456.**

తేది: 01-05-2025 విజయవాడ. ఆథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

బాల్య వివాహాలతో బతుకు ఛిద్రం

విశాలాంధ్ర-దొనకొండ: బాల్య వివాహాలు చేయటం వలన బాలికల బ్రతుకు ఛిద్రమవుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుభాషిణి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాల్య వివాహాలు అరికట్టేందుకు జరిగిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బడి బయట ఉన్న బాలికలకు వివాహాలు చేయకుండా తిరిగి పాఠశాలలో చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో 11 నుండి 18 ఏళ్ళలోపు గల కిషోర బాలికలను సర్వే చేసి 5-20 మంది చొప్పున గ్రూపులుగా విభజించి, గ్రూపుకు ఒక లీడర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఏఎన్ఎంలు, వీఓఏలు ఆ గ్రూపుల్లో కమిటీ సభ్యులుగా ఉంటారని, దీని ద్వారా బాల్య వివాహాలను పూర్తి స్థాయిలో అరికట్టవచ్చని వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యం.శ్రీదేవి, ఎంఈఓ ఎస్.సాంబశివరావు, సీహెచ్ఓ ఇన్యాసమ్మ, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జోనల్ పోటీల్లో ప్రతిభ చాటిన జెస్సికా

విశాలాంధ్ర-ముండ్లమూరు : శ్రీ చైతన్య విద్యాసంస్థలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన జోనల్ పోటీలలో ప్రకాశం జిల్లాలోని ముండ్లమూరు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వై యేసు కాలే కుమార్తె వై జెస్సికా ప్రతిభ చాటారు. విజయవాడలో బుధవారం నిర్వహించిన ఈ పోటీలలో రన్నింగ్ రేస్ విభాగంలో రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం సాధించినట్లు విద్యార్థిని తండ్రి ఏసు కాలే తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థిని జెస్సికాను స్కూలు ఉపాధ్యాయులు అభినందించి ప్రశంసా పత్రంతో పాటు మెమెంటో అందజేశారు. జెస్సి కాను సహచర పోలీసులు అభినందనలు తెలిపారు.

రక్షిత ఫార్మ కంపెనీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు వియ్యంకులు చందన రామేశ్వర రావు హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో రక్షిత డ్రగ్స్ మరియు ఫార్మా కంపెనీ ఏర్పాటు చేశారు. బుధవారం ఫార్మా కంపెనీ నూతన కార్యాలయాన్ని కనిగిరి మాజీ శాసనసభ్యులు, వైఎస్సార్ సీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు దంపతులు, కె వి ప్రకాశ్ రావు,కదిరి పార్థసారథి దంపతులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త గిరిధర్ రెడ్డి, వరికుంటపాడు మాజీ ఎంపీపీ సుంకర వెంకటాద్రి, సుంకర అంజనాద్రి, తాతారావు, డాక్టర్ కదిరి వరుణ్, అవినాష్ దంపతులు పాల్గొన్నారు.

ప్రైవేటు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని నరవ రోడ్డులోని ఎంబీఆర్ ఫంక్షన్ హాల్‌లో కొమరోలు మండలం, గోపాలునిపల్లె గ్రామానికి చెందిన చెదుళ్ళ శ్రీనివాసరెడ్డి కుమారుడు వెంకట రామిరెడ్డి, డా.పద్మజలకు జరిగిన కళ్యాణ మహోత్సవంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు.

ఒంగోలులో అభివృద్ధి పనులు

ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల

విశాలాంధ్ర- ఒంగోలు : ఒంగోలులో పలు అభివృద్ధికర కార్యక్రమాలకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు బుధవారం శ్రీకారం చుట్టారు. నగరంలోని 9వ డివిజన్లో రూ.2కోట్లతో నిర్మించనున్న డ్రైనేజ్‌కు శంకుస్థాపన చేశారు. అలాగే తొమ్మిది డివిజన్ నందురూ. 2.70 కోట్లతో ఆరవ లైన్ నందు నిర్మించనున్న సిసి రోడ్లు, డ్రైనేజీలకు శంకుస్థాపన చేశారు. అలాగే 16వ డివిజన్ రూ.48 లక్షలతో నిర్మించిన సిసి డ్రైనేజ్‌ను ప్రారంభించారు. 24వ డివిజన్లో రూ.40 లక్షలతో ఊర చెరువు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే 35వ డివిజన్లో సాయిబాబా దేవస్థానం నందు కొత్తగా రూ. 35 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, పలువురు అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

టీడీపీ గ్రామ అధ్యక్షులు ఎన్నిక

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు, కొనకనమిట్ల మండలంలోని నాగిరెడ్డిపల్లి, రేగుమానుపల్లి, ఎదురు రాళ్లపాడు, వద్దిమడుగు గనివానిపాడు, వాగుమడుగు, చింతగుంట్ల కొనకనమిట్ల గ్రామాలలో బుధవారం ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులను ఎంపిక చేసినట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మూరబోయిన బాబురావు తెలిపారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూత్వరలో జరగనున్న టిడిపి సమస్త గత ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ కమిటీల అధ్యక్షులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నింటిని టిడిపి కైవసం చేసుకునేలా పనిచేయాలని ఆయా గ్రామ కమిటీల అధ్యక్షులకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల కన్వీనర్ తాసిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు గొల్లగట్టు సర్పంచి పెరికే సుక్కు దేవ్ ఖాన్ తెలుగు యువత జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముప్పా కాటమరాజు చిన్నారి కట్ల సొసైటీ అధ్యక్షులు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు స్థానికమ్మ వెంకటేశ్వర రెడ్డి ఆయా గ్రామాల గ్రామ కమిటీ అనుబంధ కమిటీల అధ్యక్షులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రధాని సభను విజయవంతం చేయండి

బీజేపీ నేత డాక్టర్ ఏలూరి పిలుపు



విశాలాంధ్ర-మార్కాపురం : రాజధాని నిర్మాణ పనులకు పునఃశంకుస్థాపన మహోత్సవం సందర్భంగా ఈ నెల 2వ తేదీ అమరావతిలో జరుగు భారత ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభను జయప్రదం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మోదీ పర్యటన రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యత గలదని ఆయన పేర్కొన్నారు. అమరావతిని అభివృద్ధి చేయాలన్న సంకల్పానికి ఇది నూతన శక్తిని, ప్రేరణను కలిగిస్తుందని, కావున ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు సమష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అమరావతిని వాస్తవిక రాజధానిగా తీర్చిదిద్దడంలో కేంద్రం మద్దతు చాలా కీలకమని అన్నారు. రూ 43 వేల కోట్ల నిధులతో రాజధాని నిర్మాణ పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయడం హర్షణీయమని అన్నారు. భవిష్యత్తులో అమరావతి నగరం దేశంలోనే ఒక ప్రత్యేకమైన ప్రాంతంగా గుర్తింపు పొందుతుందని, తద్వారా కొన్ని వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని ఆయన అన్నారు. బీజేపీ పార్టీ అమరావతి, ఏపీ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందడుగు వేస్తుందని డా. రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.

ఉపాధి హామీ పనులు పరిశీలన

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, ఉపాధి హామీ సిబ్బందితో కలిసి బుధవారం పరిశీలించారు. ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అవకతవకలు జరగడానికి వీలు లేదని మస్టర్ల నిర్వహణలో ఎటువంటి అవినీతి జరగకూడదని ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పనిచేయాలని ఉపాధి కూలీలకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు ఎండలు సమీపిస్తున్న తరుణంలో మూగజీవాలకు తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ నీటి తొట్లు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

బలహీన వర్గాల పక్షం సీపీఐ

విశాలాంధ్ర-కొండపి : గత 100 సంవత్సరాలుగా దేశంలో పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఎర్రజెండా నిలిచిందని సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి కె.వీరారెడ్డి అన్నారు. కొండపిలోని పొదిలి రోడ్లో కోనమనేని రాములు భవనంలో బుధవారం సీపీఐ మండల మహాసభ అలగాయపాలెం మాలకొండయ్య అధ్యక్షతన నిర్వహించారు. మండల మహాసభ నిర్వహణకు ముందు సీపీఐ కార్యాలయంలో సీనియర్ నేత జాలయ్య కార్యకర్తలతో కలిసి జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కె.వీరారెడ్డి మాట్లాడారు.

గత 100 సంవత్సరాలుగా ఎర్రజెండా దేశంలో బడుగు బలహీన వర్గాలకు అండగా ఉందన్నారు. బూర్జువా వర్గాల నుండి పీడిత వర్గాన్ని కాపాడటంలో ఎర్రజెండా ఎప్పుడు ముందు ఉంటుందన్నారు. సీపీఐ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 20 నుండి 24 వరకు ఒంగోలులో ఐదు రోజులు పాటు భారీగా సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యకర్తలు చంద్రయ్య, సాయి, ఎలమంద, రమేష్, బ్రహ్మయ్య అరుణ పాల్గొన్నారు.

బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే చట్టరీత్యా నేరం

– ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి సుచిత్ర

విశాలాంధ్ర – రేపల్లె : బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని జీవనాభివృద్ధికి ఆటంకాలు కలిగిస్తుందని రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎం సుచిత్ర అన్నారు. రేపల్లె మండలం పేటేరు గ్రామపంచాయతీ పరిధి లోని భావన్నారాయణ గుడిలో అక్షయతృతీయ సందర్భంగా బాల్య వివాహాల పై అవగాహన సదస్సును నిర్వ హించి బాల్యవివాహాలు జరగకుండా ఉండే విధంగా గ్రామ స్థాయి పెద్దలు బాల్య వివా హాల కమిటి చేయవలసిన కార్యక్రమాల గురి ంచి చర్చించారు. గ్రామాలలో బాల్య వివా హాలు జరిగినట్లయితే పెళ్ళికొడుకు, పెళ్ళి కొడుకు తల్లితండ్రులు, పెళ్లికూతురుతల్లి దండ్రులు, పెళ్ళికి డెకొరేషన్ అందరూ శిక్షార్హులు అన్నారు. రెండు సంవత్సరాల జైలుశిక్ష, రూ. 1లక్ష జరిమాన విధించటం జరుగుతుందని సుచిత్ర వివరించారు. చిన్న వయసులో బాల్య వివాహాలు పెద్దలు గుట్టు చప్పుడు కాకుండా కొన్ని గ్రామాలలో చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని, ఇలాంటి బాల్య వివా హాలపై పోలీసుల నిఘా ఉంటుందని గ్రామస్తుల ందరూ ఈ బాల్య వివాహాలను వ్యతిరేకించాలని సుచిత్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణ జిల్లా బాలిక సంరక్షణ ఆఫీసర్ బేబీ, బాపట్ల గ్రామసెక్రటరీ దాసరి శ్రీనివాసరావు, కార్తీక్, పూజారి,ఎం మురళి, గుడి సెక్రటరీ ధనుంజయ రావు, గ్రామ పెద్దలుగోలి సురేష్, శాస్త్రి, అమర్త నూరి రాఘవులు, వార్డ్ మెంబెర్సి నటరాజ్, కమిటీ సహాయ సభ్యులు, ఎంఎస్కెలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆషాలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం

విశాలాంధ్ర – అద్దంకి : అద్దంకి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్పర్సన్ ఎల్ ఎస్తేరమ్మ అధ్యక్షతన స్థానిక మున్సిపల్ సమావేశ హాలు నందు బుధవారం జరిగింది. ముందుగా ఇటీవల ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన భారతీ యు లకు కౌన్సిల్ సభ్యులు సంతాప సూచికంగా మౌనం పాటించారు. అనంతరం మున్సిపల్ ఆర్ఐ అజెండాలో పొందుపరిచిన అభివృద్ధి పనులకు సంబంధించి అంశాలను కౌన్సిలర్లకు చదివి వినిపించారు. వాటిపై ఎటువంటి చర్చ జరగక పోవడంతో అంశాలు మొత్తం కౌన్సిల్ ఆమోదం పొందినట్లు చైర్ పర్సన్ తెలి పారు. కౌన్సిలర్లు మున్సిపల్ మేనేజర్ శ్రీదేవి, ఏ ఈ లోకేష్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలతో చర్చలు జరపాలి

విశాలాంధ్ర – చీరాల : ఆదివాసీలతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపి కాల్పుల విర మణ పాటించాలని చీరాలలోని ప్రజా సం ఘాల ఐక్య వేదిక డిమాండ్ చేశారు. చీరాలలోని అంబేద్కర్ భవనం నుండి ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు మాట్లాడుతూ మావో యిస్టులపై కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆపరేషన్ కగార్ను నిలిపి వేయాలని అన్నారు. చర్చలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఆదివాసీలతో చర్చలు జరిపే చర్యలు తీసుకోవాలని కోరారు. మోహన్ కుమార్ ధర్మ మాట్లాడుతూ అదాని, అంబానీల వంటి పెట్టుబడి దారులకు గనులను, భూములను స్వాధీనం చేయడం కోసం ఆదివాసీలపై దాడులు చేస్తూ ఇప్పటికీ 500 మందిని చంపారాన్నారు. అస్సాం, ఛత్తీస్ గడ్, ఒరిస్సా తదితర రాష్ట్రాల లోని ఆదివాసీల పై దాడులు ఆపి వారితో శాంతియుతంగా చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మోహన్ రావు, ఊటుకూరి వెంకటేశ్వర్లు, శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

చీరాలలో భారీ చోరీ

– 117 సవర్ల బంగారం.. 1.60 లక్షల నగదు చోరీ

విశాలాంధ్ర–చీరాల : చీరా లలో భారీ చోరీ జరిగింది. పట్టణంలోని పువ్వాడవారి వీధిలో నివాసముంటున్న వ్యాపారవేత్త ముప్వల శివ ప్రసాద్రావు ఇంట్లో 117 సవర్ల బంగారంతో పాటు, రూ. 1,60,000 నగదును దొంగలు దోచుకెళ్లారు. ఇంటి యజమాని శివప్రసాద్రావు తన భార్యతో కలసి ఆసు పత్రికి వెళ్లి వచ్చేసరికి ఈ ఘటన జరిగింది. తలుపులు పగలగొట్టి ఇంట్లో సామాన్లు చల్లాచెదురుగా పడి ఉండడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు, క్లూస్ టీంరంగంలోకి దిగి ఆధారాల కోసం జల్లెడ పడుతుంది. అయితే ఘటన జరిగిన ప్రదేశంలో కారంపొడి చల్లి ఉండటాన్ని గమనించిన పోలీసులు దొంగలు ప్లానింగ్ ప్రకారం చేశారని భావిస్తున్నారు. చుట్టుపక్కల సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తును పోలీసులు మరింత వేగవంతం చేశారు.

ప్రశాంతంగా పాలిసెట్ ప్రవేశ పరీక్ష



విశాలాంధ్ర – అద్దంకి : పాలిటెక్నిక్ కోర్సులలో ప్రవే శాలకు బుధవారం అద్దం కిలో నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు అద్దంకి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ లాజ రస్ బాబుతెలిపారు. మూడు కేంద్రాలలో 856 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 754 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. జిల్లా పాలిసెట్ అబ్జర్వర్ వేణు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు తెలిపారు.

బాల్య వివాహాల నివారణకు

మత పెద్దలు సహకరించాలి

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : అక్షయ తృతీయ పర్వదిన సందర్భంగా దేవాలయాలు, మసీదులు, చర్చిలలో బాల్యవివాహాలు జరుగకుండా మత గురువులను చైతన్యపరచి సహకరించాలని సిఫార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ కొమరాబత్తిన రవి ప్రదీప్ అన్నారు. సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్, ఐసిడిఎస్ సిబ్బందితో కలసి బాపట్ల పట్టణంలోని వివిధ మత ప్రాంగణాలను సందర్శించి, సంబంధిత మత గురువులకు బాల్య వివాహాలు పై అవగాహన కల్పించారు. వివాహ వయసు నిండకుండా బాల,బాలికలకు ఎవరైనా వివాహం చేస్తే వివాహం చెల్లదని, ఆ వివాహం చేసిన వారిపై, వారి తల్లిదండ్రులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాల్య వివాహరహిత దేశంగా భారతదేశాన్ని చూడాలని కొరకు ప్రతి ఒక్కరం కృషిచేసి బాపట్ల జిల్లాను బాల్య వివాహ రహిత బాపట్ల జిల్లాగా తీర్చిదిద్దాలని సిఫార్డ్ సంస్థ ముఖ్య ఉద్దేశం అన్నారు. బాపట్ల పట్టణంలోని భావన్నారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో అలయ ప్రధాన పూజారికి బాల్య వివాహాలు ఈ ప్రాంతంలో జరగకుండా చూడాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం దేవాలయాల్లో బాల్య వివాహాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. అదేవిధంగా పూజారి తెలియజేస్తూ బాపట్ల పట్టణంలో ప్రసిద్ధిగాంచిన భావనారాయణ స్వామి దేవాలయంలో ఎలాంటి బాల్యవివాహాలను మేము ప్రోత్సహించమని, ఎవరైనా బాల్యవివాహం నిర్వహించమని వస్తే తప్పనిసరిగా సంబంధిత అధికారులకు మేము తెలియజేస్తామని హామీ ఇచ్చారు. బాల్యవివాహాలు జరగకుండా వాటిని నిరోధించడానికి కైలాష్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్,న్యూ ఢిల్లీ వారి సహకారంతో కృషి చేస్తుందని సంస్థ కోఆర్డినేటర్ బడుగు కిషోర్ తెలియజేశారు. బాపట్ల పట్టణం విద్యానగర్ ఫస్ట్ లైన్ నందు సిఫార్డ్ సంస్థ కార్యాలయం ఏర్పాటు చేసి బాలల సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ లీగల్ ఆఫీసర్ పి మౌనిక, కేస్ వర్కర్ జి సుకన్య, అంగన్వాడి సిబ్బంది, సిఫార్డ్ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ పి మరియ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్గా టి.మోహన్రాజు

విశాలాంధ్ర – బాపట్ల : బాపట్ల జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్గా టి.మోహన్ రాజు బుధవారం ఉద్యోగబాధ్యతలు చేపట్టారు. మోహన్ రాజు బాపట్ల జిల్లా ఏర్పడిన పుటి నుండి డివిజనల్ పౌరసంబంధాల అధికా రిగా పనిచేస్తూ రెండు సంవత్సరాలు బాపట్ల జిల్లాలో పనిచేశారు. అనంతరం 2024 సంవత్స రం జనవరిలో జిల్లా పౌరసంబంధాల అధికారిగా పదోన్నతిపై నెల్లూరు జిల్లాకు వెళ్లారు. నవంబర్ మాసంలో డిప్యూటేషన్పై జిల్లా పౌర సంబంధాల అధికారిగా బాపట్ల జిల్లాకు ప్రభుత్వం నియమించింది. తిరిగి బాపట్ల జిల్లా సమాచార శాఖకు పూర్తి ఆదనపు బాధ్యతలపై అసిస్టెంట్ డైరెక్టర్గా ప్రభుత్వం నియమించింది. జిల్లా సమాచారం పౌర సంబంధాల అధికారి వారి కార్యాల యంలో బుధవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. మోహన్రాజుకు కార్యాలయ సిబ్బంది సీనియర్ సహాయకులు పద్మావతి, జూనియర్ సహా యకులు రవి, సుభాని, కిరణ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

క్రమశిక్షణ అలవరచుకోవాలి

విశాలాంధ్ర–ఇంకొల్లు : పిల్లలు ఎదుటి వారితో పాటు క్రమశిక్షణ అలవర్చుకుంటే సమాజంలో మంచి పేరు ప్రఖ్యా తులు వస్తాయని ఇడుపులపాడు గ్రామ గ్రంథాలయ పాలకు రాలు ఏ.శకుంతల అన్నారు. వేసవి శిక్షణ శిబిరం మూడవ రోజులో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు క్విజ్, స్పోకెన్ ఇంగ్లీష్లో పోటీలు నిర్వహించారు. విద్యార్థులతో నీతి కథలు చెప్పించి అందులోని నీతిని గ్రహించమన్నారు.

ప్రధాని కార్యక్రమానికి 17 బస్సులు ఏర్పాటు

విశాలాంధ్ర–కర్లపాలెం : అమరావతిలో ప్రధాన మంత్రి మోదీ పర్యటనను విజయవంతం చేయాలని ఎండిఓ అద్దూరి శ్రీనివాస రావు చెప్పారు. ప్రధాని మోదీ సభకు కర్లపాలెం మండలం నుంచి జన సమీకరణ కోసం 17 బస్సులలో నాయకులు ప్రజలు తరలి వెళ్లడం జరుగుతుందని చెప్పారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బస్సులలో కావాల్సిన అన్ని సౌక ర్యాలు భోజనం, మంచినీరు, ఓఆర్ఎస్ఎల్ ప్యాకెట్స్, ప్రాథమిక చికిత్స కిట్లను ఉంచడం జరుగుతుందని ఎంపీడీవో చెప్పారు. మోదీ పర్యటన అనంతరం తిరిగి ప్రజలను సురక్షితం తీసుకువస్తామని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వేణుగోపాల్ రెడ్డి, ఏ పీఎం శ్రీనివాసులు రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఏఎన్ఎంలు, మహిళా పోలీసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విజ్ఞాన గని గ్రంథాలయాలు

విశాలాంధ్ర – సంతమాగులూరు : జ్ఞానాన్ని పెంపొందించి, విద్యావంతులుగా ఎదిగేందుకు గ్రంథాలయాలు దోహద పడతాయని గ్రంథపాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి అన్నారు. మూడో రోజు బుధవారం వేసవి విజ్ఞాన శిబిరాన్ని సంతమాగులూరు గ్రంథాలయంలో నిర్వహించారు. 16మంది విద్యార్థులు హాజరై పుస్తక పఠనం చేశారు. దిన పత్రికలు, చరిత్ర, సామాజిక అంశాల గురించి తెలియజేసే వివిధ రకాల పుస్తకాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ఈ వేసవి సెలవుల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను లైబ్రరీకి పంపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రూ.1.17 కోట్లతో అభివృద్ధి పనులకు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం

విశాలాంధ్ర - రేపల్లె : రూ.1.17 కోట్ల నిధులతో పట్టణంలోని వివిధ అభివృద్ధి పనులకు రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. బుధవారం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం చైర్పర్సన్ కట్టమంగ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు సమావేశంలో ప్రస్తావించారు. పురపాలక సంఘ పరిధిలో 2025-26 సంవత్సరానికి మునిసిపల్ సరిహద్దుల్లోని రోడ్డు మార్గంలో మైనేని సీతారామయ్య మార్కెట్ ఆసీలు వసూలు చేసుకుని హక్కు మదివాడ శ్రీనివాసరావుకు కల్పిస్తూ ఏప్రిల్ ఒకటి నుండి 31 మార్చి 2026 వరకు కల్పిస్తూ కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. 2025-26 సంవత్సరానికి మునిసిపల్ కబేలా ఆసీలు, వసూలు చేసుకునే హక్కును షేక్. హీనా కౌసర్‌కు అధికారం కలిపిస్తూ కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. 2025-26 సంవత్సరానికి విక్టోరియా సత్రం కింద ఉన్న భూమి విశ్వేశ్వర గ్రామ పొలము 13 సెంట్లలో ఫల సాయం అనుభవించు హక్కును పొందుటకు నిర్వహించిన బహిరంగ వేలంలో ఎక్కువ మొత్తం ఎం.మహేశ్వరరావు వేలంపాట పాడినందున వసూలు చేసుకునే హక్కు కల్పిస్తూ కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ భవనానికి రంగులు వేసేందుకు జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన 29 లక్షల రూపాయల గ్రాంట్‌ను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా సమావేశంలో ఆమోదించారు. ఈ సమావేశంలో రేపల్లె మున్సిపల్ వైస్ చైర్మన్లు గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, తూనుగుంట్ల విశ్వనాథ్ గుప్తా, మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్ర రావు,ఏఈలు రోహిణి, జాన్ శామ్యూల్, మేనేజర్ శివప్రసాద్, మున్సిపల్ ఆర్వో రత్నాంజలి, పలువురు కౌన్సిల్ సభ్యులు కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా బసవేశ్వరుడు జయంతి

విశాలాంధ్ర - నిజాంపట్నం : సమసమాజ స్థాపనకు మహాత్మా బసవేశ్వరుడు చేసిన కృషి ఎనలేనిదని ఎంపీ డీవో ఎన్. నాగలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి ఆధ్వర్యంలో మహాత్మా బసవేశ్వరుడు జయం తి ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా సమాజాభి వృద్ధికి కృషి చేసిన మహనీయుడు బసవేశ్వరుడని కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీ కాంతమ్మ, పంచాయతీ కార్యదర్శులు ఎం.శ్రీనివాస రావు, మురళి, బి.వీరాస్వామి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మేడే వేడుకల జయప్రదానికి పిలుపు

విశాలాంధ్ర-సంతమాగులూరు :సంతమాగులూరు మండలం పరిధిలో జరగనున్న మేడే వేడుకలను జయప్రదం చేయాలని సీపీఐ మండల సమితి కార్యదర్శి, సహాయ కార్య దర్శులు మల్లెల ఏసోబు, షేక్ కాలేషాగారి ఖాదర్ బాషా బుధవారం ప్రకటనలో కోరారు. మే 1న సంతమాగులూరు తహశీల్దార్, ఎన్నెస్పీ కార్యాలయాలతో పాటు ఏల్చూరు, పుట్టావారిపాలెం (అడ్డరోడ్డు) కూడలి వద్ద సీపీఐ, ఏఐటీయూసీ జెండాలు ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. భవన నిర్మాణ రంగంలోని కార్మికులు, కష్టజీవులు, పీడబ్ల్యూడీ కెనాల్ వర్కర్స్, ఆటో డ్రైవర్స్, అంగ న్వాడీ, ఆశా కార్యకర్తల సంఘాల నేతలు ఈ వేడుకలకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఉచిత టైలరింగ్‌శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగపర్చుకోవాలని జిల్లా బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం వెంకటేశ్వరావు కోరారు. స్థానికమండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని నూతన ఎన్ఆర్ఈజీఎస్ భవనం నందు జరుగుతున్న మండల స్థాయి ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో మహిళలు 70శాతం అటెండెన్స్ ఉండాలని ఆయన సూచించారు. వీరి వెంటఎంపీడీవో సురేష్ బాబు ఉన్నారు.

అమరావతి నిర్మాణ పునః ప్రారంభం సభను జయప్రదం చేయండి

– జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కండేయబాబు

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : అమరావతి నిర్మాణ పునః ప్రారంభం సందర్భంగా మే 2న వెలగపూడిలో జరిగే ప్రధాని నరేంద్రమోదీ పర్యటన కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాపట్ల పార్లమెంట్ పరిశీలకులు వడ్రాణం మార్కండేయ బాబు తెలిపారు. జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త వెంకట శివన్నారాయణ అధ్యక్ష తన బాపట్ల పట్టణంలోని జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వడ్రాణం మాట్లాడుతూ అమరావతి నిర్మాణం పునఃప్రారంభం పనులు జరుగు భారీ బహి రంగా సభకి ముఖ్య అతిథులుగా ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ హాజరవుతున్నార న్నారు. బాపట్ల పార్లమెంట్ పరిధిలో ఉన్న కూటమి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో బాపట్ల రూరల్ మండలం అధ్యక్షులు దాసరి ఏసుబాబు, పిట్లవాని పాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్ ఉమ్మడి బాపట్ల ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యురాలు జిడుగు విజయ మాధురి, తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల సూర్యలంక బీచ్ రోడ్డులో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాస రావు ఏర్పాటు చేసిన నూతన ముప్పలనేనీస్ ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంక్‌ను శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్‌రెడ్డి, బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్, నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

విశాలాంధ్ర - పిట్లవానిపాలెం : వాహనదారులు తమ వాహనాలకు సంబం ధించిన పత్రాలన్నీ కలిగి ఉండాలని చందోలు ఎసై వెంకట శివ కుమార్ సూచించారు. బుధవారం రెడ్డిపాలెం హైవే నందు వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని చెప్పారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వ రాదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించి పెండింగ్‌లో నున్న ఈ-చలనాలను వెంటనే చెల్లించాలని ఎస్ఐ సూచించారు.ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఎల్ఓసీలు మంజూరు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న చీరాల మండలం వాడరేవు గ్రామస్తులు గనిగల శామ్యూల్ వైద్య సదుపాయం నిమిత్తం రూ. 3,50,000, వేటపాలెం మండలం దేశాయిపేట గ్రామస్తులు కల్లి వెంకటేశ్వర్లు వైద్య సదుపాయం నిమిత్తం రూ. 3,50,000, ఎల్ఓసి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మంజూరు చేయించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి చీరాల నియోజక వర్గ శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్యకి కృతజ్ఞతలు తెలిపారు.

అటవీ శాఖ అధికారి భీమయ్యకు ఘన వీడ్కోలు

విశాలాంధ్ర - బాపట్ల : అటవీ శాఖ జిల్లా అధికారిగా భీమయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. బాపట్ల రూరల్ ప్రాంతం కోమలి రిసార్ట్స్ ఆయన పదవీ విరమణ కార్యక్రమాన్ని సహచార ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నో మొక్కలను నాటి వాటి బాగోగులను స్వయంగా పర్యవేక్షించేవారన్నారు. ఆయనకు మొక్కలు అంటే ఎనలేని అభిమానం ప్రేమతో ఎక్కడ పని చేస్తారో ఆ ప్రాంతంలో ఆయన మొక్కలు నాటి ఒక వనాన్నే నిర్మించేవారని సహచర ఉద్యోగులు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సి ఎఫ్ గుంటూరు సర్కిల్ ఐకేవి రాజు, ఐఎఫ్ఎస్, ప్రకాశం జిల్లా డీఎఫ్ఓ వినోద్, రెగ్యులర్, ప్రకాశం జిల్లా రాజశేఖరరావు, సోషల్ ఫారెస్ట్ డిఎఫ్, సబ్ డిఎఫ్ఓ కనిగిరి పి శ్రీనివాసరావు, రేంజ్ ఆఫీసర్స్ అటవీ శాఖ అధికారులు సిబ్బంది టింబర్ డిపో ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

విశాలాంధ్ర - వేటపాలెం : మండలంలోని ప్రధాన రహదారుల్లో వేటపాలెం ఎస్సై మీసాల వెంకటేశ్వర్లు వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధిత పత్రాలు లేని వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. సంబంధిత పత్రాలు లేని వాహనదారులపై కఠిన చర్యలు తప్పవని, లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని, వాహనానికి సంబంధిత పత్రాలు తప్పనిసరిగా వాహనంలో ఉంచుకోవాలని నియమ నిబంధనలకు తప్పనిసరిగా పాటించాలని ఆయన వాహనదారులను హెచ్చరించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

విశాలాంధ్ర - రేపల్లె : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఆంధ్రప్రదేశ్ జనతా దళ్ ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తాత సాయిబాబా అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆపరేషన్ తక్షణమే నిలిపివేయాలని, కేంద్రం కాల్పుల విరమణ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. మధ్య భారత దేశ రాష్ట్రాలైన తెలంగాణ, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, ఛత్తీస్గఢ్, ఒరిస్సా రాష్ట్రాల్లో విస్తరించిన ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వం దారుణ మారణ కాండను కొనసాగించడం ద్వారా అమాయ కులైన భారత పౌరులను హతమారుస్తోందని ఆయన ఆవేదనవ్యక్తం చేశారు. ఆయా రాష్ట్రాల సీఎంలతో ప్రధానమంత్రి మోదీ, సమావేశాలు ఏర్పాటు చేసి మావో యిస్టులు పోలీసులు ప్రభుత్వాలు కలసి శాంతి చర్చలు జరిపినట్లయితే ఆయా రాష్ట్రాల ప్రజలు సుఖ శాంతులతో జీవిస్తారని సాయిబాబా విజ్ఞప్తి చేశారు.

ఆడపిల్లని చదవనిద్దాం..ఎదగనిద్దాం

విశాలాంధ్ర-చెరుకుపల్లి : ఆడపిల్ల ఇంటికి లక్ష్మీదేవి వంటిదని ఆమెకు ఉన్నత విద్యను అందించి సమా జంలో ప్రాముఖ్యత గల స్థానంలో చూడాలని మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో కిశోర వికాసం సమ్మర్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎండిఓ మాట్లాడుతూ గ్రామం లోని 15-18 సంవత్సరాల ఆడపిల్లకు బాల్యవివాహాల వలన వచ్చేనష్టాలు, చదువు యొక్క ఆవశ్యకత, ఆరోగ్యం మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వివో ఏలు, అంగన్వాడి కార్యకర్తలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

నీతి కథలపై బోధన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా నీతి కథలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలపై విద్యార్థులకు శిక్షణను ఇచ్చారు. ఈ శిక్షణా శిబిరంలో కారంచేడు మండలం స్వర్ణ గ్రామంలోని జడ్ పి ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కమల్ బాబు పాల్గొని విద్యార్థులకు ఇంగ్లీష్ బేసిక్స్ పై శిక్షణను అందించారు. గ్రంథ పాలకురాలు ధనమ్మ, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై రైతులకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలంలో వెంకటాచలంపల్లి రైతు సేవ కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి వి బాలకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నమూనాలను సేకరించే విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైతులు తమ పొలంలోని పోషక విలువలు తెలుసుకోవడం వలన వేసిన పంటకు ఏ పోషకాలు ఎంత మోతాదులో అవసరమో తెలుసుకొని తగిన మోతాదులో ఎరువులు వాడకం వలన తక్కువ ఖర్చుతో ఎక్కువ పంట దిగుబడి పొందవచ్చని వ్యవసాయ అధికారి తెలిపారు. ప్రతి రైతు గ్రామ రైతు సేవా కేంద్రంలో మట్టి నమూనా పరీక్షించు యాప్‌లో నమోదు చేసుకోవాలని తరువాత పొలం లోని నమూనా తీయు ప్రదేశాన్ని ఫోటో తీసుకోవాలని రైతుతో పాటు నమూనా తీయు ప్రదేశాన్ని ఫోటో తీసుకోవాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. తరువాత మట్టి నమూనా తీసే క్రమంలో గతంలో ఆ పొలములో వేసిన పంట గురించి రాబోయే కాలంలో వేసే పంట గురించి యాప్‌లో నమోదు చేయాలని అన్నారు. ఈ ఏడాది మండలంలో 23 రైతు సేవ కేంద్రాల్లో 1280 మట్టి నమూనాలను సేకరించడానికి ప్రణాళిక ఏర్పాటు చేసినట్లు వ్యవసాయశాఖ అధికారి తెలిపారు. ప్రతి రైతు సేవ కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా తమ పొలంలోని మట్టి నమూనాలను సేకరించుట కొరకు సహకరించి మీ భూమి యొక్క పోషక విలువలు తెలుసుకోవాలని, మట్టి నమూనాలు ఆధారిత ఎరువులు వేయాలని, మట్టి నమూనాలు ద్వారా సరైన పంట తెలుసుకొని వేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయగ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

సీపీఐ మండల కార్యదర్శిగా ఆర్ లక్ష్మి

విశాలాంధ్ర-కొండపి : కొండపిలోని పొదిలి రోడ్‌లో ఉన్న కూనంనేని రాములు భవనంలో బుధవారం నిర్వహించిన సీపీఐ మండల మహాసభలో కౌన్సిల్ సభ్యులు సీపీఐ మండల కార్యదర్శిగా లక్ష్మీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. నూతనంగా ఎన్నికైన ఆర్ లక్ష్మి మాట్లాడారు. మండలంలో సీపీఐ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. పేదల పక్షాన నిలబడి వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తా ఉన్నారు.

విద్యార్థులకు పుస్తక పఠనం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : వేసవి శిక్షణ తరగతులలో భాగంగా బుధవారం విద్యార్థిని విద్యార్థులకు పుస్తక పఠనం గురించి వివరించారు. తదుపరి విద్యార్థినీ విద్యార్థులతో కథలు చెప్పించారు. తదుపరి డాన్స్ ప్రోగ్రాం, ఇంగ్లీష్ ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఫ్యాకల్టీలు బి ఆదిలక్ష్మి, బాలంకమ్మ పిల్లలకు, గ్రంథ పాలకుడు డి వెంకట్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో, విద్యార్థిని, విద్యార్థులకు, ఉచిత వేసవి శిక్షణ తరగతులకు హాజరవుతున్నట్టు తెలిపారు.

బాలికల అక్రమ రవాణా పై అవగాహన అవశ్యం

ఎంపీపీ గంగసాని లక్ష్మి

విశాలాంధ్ర-పామూరు : వేసవి సెలవుల్లో కిశోర బాలికలకు బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా పై అవగాహన కల్పించాలి అని ఎంపీపీ గంగసాని లక్ష్మి, ఎంఈఓ కరుణకుమారిలు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అంగన్వాడీ సూపర్వైజర్ గోళ్ల పద్మజ అధ్యక్షతన మహిళా పోలీసులు, ఎంపీహెచ్ , అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, వివోఏలకు కిషోరి వికాసంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి గంగసాని లక్ష్మి, ఎంఈఓ కరుణ కుమారిలు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో కిశోర బాలికలకు గ్రామస్థాయిలో 5 గురు కమిటీ సభ్యులు కిశోర బాలికలను గుర్తించి 10 లేక 15 మందిని గ్రూపుగా చేసి వ్యక్తిగత పరిశుభ్రత, నైతిక విలువలు, ట్రాఫికింగ్, గుడ్ టచ్-బ్యాడ్‌టచ్ తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలోఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య బంగారు బాల్యం మండల కమిటీ మెంబర్, స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు, వివో ఏలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు సిహెచ్ రామసుబ్బులు, అనిత, వాణి, రమీజ పాల్గొన్నారు.

ఏపీ కమ్మవారి సేవాసమాఖ్య రాష్ట్ర అధ్యక్షులుగా 'మండవ' ఏకగ్రీవం

- మంగళగిరిలో జరిగిన సమావేశంలో పెద్దల తీర్మానం

విశాలాంధ్ర-ఒంగోలు : ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవాసమాఖ్య రాష్ట్ర అధ్యక్షులుగా మండవ మురళీ కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. మంగళగిరిలోని రాయల్ బ్యాంకెట్ హాలు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మపెద్దలు సమావేశము బుధవారం నిర్వహించారు. ఈ సమావేశములో రాష్ట్ర కమ్మ సామాజికవర్గం అవసరాలు దృష్ట్యా కమ్మవారి సేవా సమాఖ్య-ఆంధ్రప్రదేశ్ "పేరిట ఒక ట్రస్టును కమ్మ వారి సేవా సమాఖ్య-ఆంధ్రప్రదేశ్ " ఏర్పాటు ఏర్పాటు చేసారు. ఆ ట్రస్టుకు గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ గని భాస్కరరావుని, అధ్యక్షులుగా మండవ మురళీకృష్ణ, ప్రధాన కార్య దర్శిగా కొత్తపల్లి రమేష్‌చంద్ర, కోశాధికారిగా గూడూరి నాగ కోటేశ్వరరావు, కార్యదర్శిగా సూరపనేని స్వరూపరాణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రస్టును ఏర్పాటు చేసిన గూడూరు సత్యనారాయణకు రాష్ట్ర కమ్మ సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలపు జగదీష్ , అక్కిన ముని కోటేశ్వరరావు, గ్రేటర్ విజయవాడ కమ్మవారి సేవాసమితి అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు, గుమ్మడి రామకృష్ణ గద్దెశ్రీనివాస్, దీని కామేశ్వరరావు, ప్రకాశం జిల్లా కమ్మవారి సేవాసమితి కార్యదర్శి ఆలా నాగేశ్వరరావు, కమ్మవారి సేవా సమితి కమ్మవారి సేవాసమితి కన్వీనర్ కాట్రగడ్డ రఘుపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

నవజాత శిశువుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నవజాత శిశువుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా, వైద్యాధికారులతో సమావేశమై జిల్లాలోని గిద్దలూరు, వై. పాలెం, కొండపి, మార్కాపురం, రిమ్స్ ఆసుపత్రుల్లో నవజాత శిశువుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత మెడికల్ అధికారులతో సమీక్షించి తగు సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా. శ్రీనివాస నాయక, ఎపిఎంఎస్ఐడిసి ఈఈ నిర్మల్ కుమార్, కమ్యూనిటీ ఎంపవర్మెంట్ ల్యాబ్ రీసర్చ్ ఆర్గనైజేషన్ ప్రతినిధి శ్రావ్య, గిద్దలూరు, వై. పాలెం, కొండపి, మార్కాపురం, ఆసుపత్రుల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహ నిషేధ చట్టంపై అవగాహన

విశాలాంధ్ర - కనిగిరి: బాల్య వివాహాలకు వ్యతిరేకంగా మత పెద్దలను, ప్రజలను ఐక్యపరిచే లక్ష్యంతో చేస్తున్న ప్రచార కార్యక్రమంలో భాగంగా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సహకారంతో గుడ్ హెల్ప్, యాక్సెస్ టు జస్టిస్, సార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక దేవాలయ, మసీద్, చర్చి మత పెద్దలకు బాల్య వివాహాల నిషేధ చట్టం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ అందరం కలసి బాల్య వివాహ రహిత భారతదేశాన్ని నిర్మిద్దామని అన్నారు.కార్యక్రమం లో జివన్ అండ్ జిడికె ఫౌండేషన్ చైర్మన్, ఐసిడిఎస్ బ్లాక్ కోఆర్డినేటర్ గధం శ్యాముల్ గెర్షోమ్, గుడ్ హెల్ప్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, సార్డ్స్ సంస్థ ప్రతినిధి సలోమి, సంఘం పెద్దలు కుంచెం ఐక్రయ్య, పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ చరిత్ర తెలుసుకుని మాట్లాడాలి

- గాడ్సే వారసులకు వకల్తాగా పవన్ మాట్లాడటం విచారకరం
- కాంగ్రెస్ పార్టీ ఒంగోలు నియోజకవర్గం సమన్వయ కర్త 'ఈదా' హితవు

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ దేశ చరిత్రను తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని, గాంధీని చంపిన గాడ్సే వారసులకి వకల్తా పుచ్చుకుని మాట్లాడటం దురదృష్టకరమని పీసీసీ ప్రధాన కార్యదర్శి,ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త, తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జ్ ఈదా సుధాకరరెడ్డి విమర్శించారు. ఒంగోలులోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈదా మాట్లాడుతూ జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాంగ్రెస్ పార్టీ మీద చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. పవన్ కళ్యాణ్ రెండు లక్షల పుస్తకాలు నేను చదివాను నేను అపర మేధావిని అని సభలో కూడా చెప్తా వుంటారని, మరి కనీసం భారతదేశ స్వతంత్రం కోసం పోరాడినటువంటి కాంగ్రెస్ పార్టీ గురించి చదువుకోవడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకి కాంగ్రెస్ పార్టీకి దేశభక్తి లేదు, కాంగ్రెస్ పార్టీ వాళ్ళందరూ కూడా పాకిస్తాన్ వెళ్లిపోండి అని ఆయన మాట్లాడటం ఆయన అజ్ఞానానికి పరాకాష్ట అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశభక్తి గురించి మరొకసారి పవన్ కళ్యాణ్‌కి గుర్తుచేసుకోవాలన్నారు. మహాత్మా గాంధీ భారత దేశ స్వాతంత్రానికి నాయకత్వం వహించి స్వతంత్రం వచ్చిన తర్వాత ఆర్ఎస్ఎస్ నాయకుడు గాడ్సే బుల్లెట్లకి నేలకొరిగినటువంటి మహనుభావుడు అలాగే స్వతంత్రం వచ్చిన తర్వాత మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పాకిస్తాన్ మీద మొదటి సారిగా యుద్ధం చేసి పాకిస్తాన్ గుండెల్లో గునపం దించి విజయం సాధించారన్నారు. అలాగే లాల్ బహదూర్ శాస్త్రి దేశరెండవ ప్రధానిగా రెండో సారి పాకిస్తాన్ మీద యుద్ధం చేసి పాకిస్తాన్ సేనలను తరిమి తరిమి కొట్టినటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రధాన మంత్రులు శ్రీమతి ఇందిరా గాంధీ ఉక్కు మహిళ పాకిస్తాన్ మీద యుద్ధం చేసి లాహోర్ వరకు పాక్ సైనికులను తరిమికొట్టి పాకిస్తాన్‌ని రెండు దేశాలుగా (బంగ్లాదేశ్) విభజించినటువంటి ధీరవనిత బీజేపీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి అపర ఖాళీ అని పార్లమెంట్‌లో మెచ్చుకున్నటువంటి కాంగ్రెస్ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ, మరి వీరందరూ కూడా పాకిస్తాన్ మీద యుద్ధం చేసి పాకిస్తాన్ని తరిమి తరిమి కొట్టి పాకిస్తాన్‌కు గుణపాఠం చెప్పినటువంటి ధైర్యం ఉన్నటువంటి ప్రధాన మంత్రులు కాంగ్రెస్ ప్రధాన మంత్రులు అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ విదేశీ పర్యటన అర్థాంతరంగాముగించుకొని ఇండియా వచ్చి నేరుగా కాశ్మీర్లో గాయపడినటువంటి ప్రజల్ని మరణించినటువంటి కాశ్మీర్ వాసుల్ని పలకరించినటువంటి సందర్భాన్ని ఒక సారి గుర్తు చేసుకోవాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్నటువంటి బిజెపి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం దేశం ద్రోహం అని మీరు తలిస్తే మేము బిజెపి ఆర్ఎస్ఎస్ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఒంగోలు నియోజక వర్గం ఇన్‌చార్జ్ బిఆర్ గౌస్, సుదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.

కారు బోల్తా ఒకరు మృతి



విశాలాంధ్ర-సీఎస్‌పురం : కారు బోల్తా పడి ఒకరు మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు స్థానిక ఎస్ఐ ఆర్ సుమన్ కథనం మేరకు సీఎస్‌పురం మండలం అరివేముల గ్రామానికి చెందిన బాణాల కృష్ణ (40) పామూరు నుంచి సీఎస్‌పురం కారులో వస్తుండగా మార్గమధ్యంలో కోవిలంపాడు కంభం పాడు మధ్యలో కారు అదుపు తప్పి పల్టీకొట్టడంతో కారు నడుపుతున్న కృష్ణ స్పాట్‌లోనే మృతి చెందారు. మృతి చెందిన కృష్ణకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్య నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆర్ సుమన్ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. కారు ప్రమాదానికి అతివేగమని తెలుస్తుంది.

పోలీస్ శాఖకు విశేష సేవలు
అందించడం అభినందనీయం

– అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్

విశాలాంధ్ర–బాపట్ల : సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించడం అభినందనీయమని అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ కొనియాడారు. పోలీస్ శాఖకు 34 సంవత్సరాలపాటు విశేష సేవలను అందించి పదవి విరమణ పొందిన ఏఎస్ఐ దాసరి సుబ్రహ్మణ్యం బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని వీసీ హాల్‌లో అడిషనల్ ఎస్పీ పూల మాల వేసి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు.దాసరి సుబ్రహ్మణ్యం 1990 సంవత్సరంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఏఆర్ కానిస్టేబుల్‌గా నియమితులయ్యారు. 2005లో ఏఆర్ విభాగం నుండి సివిల్‌కు కన్వర్షన్ అయ్యారు. సిఐడి, కోస్టల్ సెక్యూరిటీ ఫోర్స్‌లతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ వరకు పదోన్నతులు పొంది ప్రస్తుతం బాపట్ల స్పెషల్ బ్రాంచ్ నందు విధులు నిర్వహిస్తున్నారు. 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు చేసిన సేవలకు గాను ప్రభుత్వం నుండి మొత్తం 120 రివార్డులు, సేవ పథకం అందుకున్నాడు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ 2729 దాసరి సుబ్రహ్మణ్యం అతడి సతీమణిలను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ విజయ సారథి, ఎస్బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్ పాల్గొన్నారు.

ప్రధాని మోదీకి ప్రజా రాజధాని అఖండ స్వాగతం

- మండల సమన్వయ సమావేశాలలో చిత్తూరు టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు పరిశీలకుడు సిఆర్ రాజన్
- పెద్ద ఎత్తున తరలి రండి ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర – యద్దనపూడి : అమరావతి రాజధాని పునఃనిర్మాణానికి వస్తున్న ప్రధాని మోదీకి అఖండ స్వాగతం పలకాలని చిత్తూరు టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు, వన్యకుల క్షత్రియ చైర్మన్, పరిశీలకుడు సీఆర్ రాజన్ పేర్కొన్నారు. బుధవారం చిన్నగంజాం, ఇంకొల్లు, యద్దనపూడి, కారంచేడు, పర్చూరు మండలాల పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మోదీ పాల్గొనే సభను విజయవంతం చేసేందుకు ప్రతి నాయకుడు కార్యకర్త సమన్వయంతో పని చేయాలని సూచించారు. రాజధాని నిర్మాణం పున:ప్రారంభం మన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బాటలు పడతాయన్నారు. మే 2న అమరావతిలో రాజధాని పనులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరుకానున్నారని ఈ సభను కనివిని ఎరుగని రీతిలో విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజాప్రతినిధులు సమన్వయంతో సభా వేదికకు ప్రతి బస్సు వెళ్లేలా చూడాలన్నారు. ముఖ్యంగా రైతులు, విద్య, వైద్య, వివిధ రంగాలకు చెందిన వారు హాజరయ్యేలా చూడాలన్నారు. బస్సులు బయల్దేరే వేళల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు ప్రతి గ్రామం నుంచి సభకు వచ్చే వారికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని వెల్లడించారు. తాగునీరు, ఆహారం తదితరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని నేతలకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి పార్టీ శ్రేణులకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పర్చూరు నియోజకవర్గ అగ్రభాగాన ఉంటుందని నరేంద్ర మోదీకి స్వాగతం పలికే కార్యక్రమంలో పర్చూరు నియోజకవర్గం పాత్ర ప్రముఖంగా ఉండాలన్నారు. ప్రతి నాయకుడు కార్యకర్త సమన్వయంతో సభకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోద వీరయ్య, శ్రీనివాసరావు, రామకృష్ణ, మార్కు రంగయ్య, సీతయ్య తారకరామారావు, సురేంద్రబాబు, కాసిం, చౌదరి, శంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్‌లో క్యాంటీన్ ప్రారంభించిన దామచర్ల

విశాలాంధ్ర–ఒంగోలు : స్థానిక శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటుచేసిన" శ్రీ రామ్ ఫుడ్ కార్నర్ "క్యాంటీన్‌ను ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు ప్రారంభిం చారు. హాస్పిటల్‌కు వచ్చిన పేషెంట్లకు సందర్శ కులకు, స్టాఫ్ సౌకర్యార్థం టిఫిన్, మీల్స్, జ్యూస్ ఏర్పాటు చేశారని, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ ఎముకలు, కీళ్ల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ తెలియజేశారు. ఈ క్యాంటీన్ ద్వారా పోషకాహార నిపుణులు (డైటీషియన్) పర్య వేక్షణలో పేషెంట్లకు పోషక ఆహారం అందజేయబడుతుం దని తెలియజేశారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఒంగోలు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో గత 12 సంవత్సరాల నుండి ప్రతినెల మొదటి గురువారం పేద ప్రజలకు ఉచితంగా అన్ని మల్టీ స్పెషాలిటీ విభాగాలకు ఉచిత ఓపీ, షుగర్ థైరా యిడ్, ఈసీజీ, గర్భిణీ స్త్రీలకు అల్ట్రాసౌండ్ స్కాన్, ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష, పాదాల నరాల స్పర్శ పరీక్ష లాంటి వివిధ పదకొండు రకాల విలువైన పరీక్షలకు ఉచితంగా చేయబడుతున్నాయని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. అలాగే వంశీకృష్ణని ప్రత్యేకంగా అభినందించారు. డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో మెదడు మరియు వెన్నెముక, నరముల వైద్య విభాగం నూతనంగా ప్రారంభించామని అనుభవజ్ఞు లైన డాక్టర్ల ఆధ్వర్యంలో పేషెంట్లకు వైద్య సేవలు అందిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ శ్రీమతి గంగాడ సుజాత, డాక్టర్ చాపల శాంతకుమారి, క్యాంటీన్ ప్రతి నిధులు బాలకృష్ణ, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు మంత్రి గొట్టిపాటి శంకుస్థాపనలు

విశాలాంధ్ర – అద్దంకి: విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం అద్దంకిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ద్వారకా నగర్‌లో 4.50 కోట్లతో నూతనంగా నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్కు, ఎన్ ఎస్పీ కాలనీలో 6.73 కోట్లతో నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకు స్థాపనలు చేశారు. సింగరకొండ రోడ్డులో2.25 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఫైర్ స్టేషన్‌కు భూమి పూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన తిరునాళ్ల మహోత్సవం

విశాలాంధ్ర – పిట్లవానిపాలెం : మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగలాముఖి అమ్మవారి వార్షిక తిరునాళ్ల మహోత్సవం తొలిరోజు అఖండ జ్యోతి దీపారాధనతో బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదమంత్రాలతో శ్రీ అమ్మవారికి తెల్లవారుజామున అభిషేకము జరిపి శ్రీ ఉమా సుందరి మహాదేవిగా విశేషాలంకారములో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వీరాచార ఆచారవంతుల సంప్రదాయం ప్రకారం అమ్మవారికి వివిధ రకాల సేవలు కొనసాగించి అమ్మవారి ప్రతి రూపాలైన పావనము ఘటము బుధవారం చందోలు, కొత్త రెడ్డిపాలెం, సంఘము ప్రాంతాలలో ఊరేగింపు జరిపి ఆలయమునకు చేరాయి.ఈ కార్యక్రమాల్లో పెను గొండ కేశవరావు దంపతులు పూజా కార్యక్ర మాలు నిర్వహించారని ఆలయ కార్యనిర్వహణాధికారి జి.నరసింహామూర్తి తెలిపారు.

కుట్టు శిక్షణా కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర–కొమరోలు : మండల కేంద్రమైన కొమరోలు నిర్వహిస్తున్న టైలరింగ్ సెంటర్‌ని ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలి బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. కుట్టుమిషన్ శిక్షణ శిబిరంలో నేర్చుకుంటున్న మహిళలతో మాట్లాడి, వారు సకాలంలో శిక్షణ కేంద్రానికి హాజరై టైలరింగ్ నేర్పించే వారిచే శిక్షణ పొందవలసిందిగా సూచనలు జారీ చేశారు. కొమరోలు మండల పరిధిలోని సూరవారిపల్లి గ్రామ సచివాలయాన్ని బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. అలాగే గ్రామ వార్డు సచివాలయానికి సంబంధించిన సర్వేలు సకాలంలో పూర్తి చేయవలసిందిగా సూచనలు జారీ చేశారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర – బేస్తవారిపేట : గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి బుధవారం బేస్తవారిపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయ ప్రాంగణంలో రూ. 1,62,44 000 లతో నిర్మించే అప్ గ్రేడ్ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి బుధవారం భూమి పూజ చేసి, శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం పశువుల వైద్యశాలను, దర్గా రోడ్డు సమీపంలోని ఈద్గా వద్ద ఏర్పాటుచేసిన నూతన మంచినీటి బోరును ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, ఎంపీడీఓ ఏవీ రంగనాయకులు, మండల టీడీపీ అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి, ప్రేమానంద్, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన

విశాలాంధ్ర – సింగరాయకొండ : సింగరాయకొండ మండలం తహసీల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రతినెల చివరి రోజున ఎస్సీ ఎస్టీ కాలనీలలో పౌర హక్కులపై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా బుధవారం పౌర హక్కుల దినోత్సవం పాత సింగరాయకొండ పంచాయతీ పరిధి, మల్లికార్జున్ నగర్ గిరిజన కాలనీలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి మండల తహసీల్దార్ రవి అధ్యక్షత వహించి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరాదీశారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల గురించి, గిరిజనులను ఎవరన్నా తక్కువగా చూసే సంఘటనలు, వారిపై దాడి చేయటం లాంటి అంశాలను వాకబు చేశారు. అదేవిధంగా ప్రభుత్వం అందించు వివిధ పథకాలను వివరించారు. సింగరాయకొండ మండల పరిధిలో ఒప్పంద కూలీలుగా పని చేస్తున్న గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే ప్రకాశం జిల్లా కలెక్టర్ వారి ద్వారా తగు న్యాయం చేయించగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు అగ్రిబోయిన రాంబాబు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుండి సురేష్, స్థానిక నాయకులు రూన్సీ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఈఓకు ఘన సన్మానం

విశాలాంధ్ర – బేస్తవారిపేట : బేస్తవారిపేట ఎంఈఓ–1 గా పని చేస్తూ బుధవారం ఉద్యోగ విరమణ చేసిన కొర్రా కాశయ్యకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలోని ఉపాధ్యాయులు ఎంఈఓ – 2 సీవీ రమణారెడ్డి అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీడీఓ ఏవీ రంగనాయకులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత 32 సంవత్సరా లుగా విద్యాభివృద్ధికి కాశయ్య చేసిన సేవలను కొనియాడారు. ఎంఈఓ –2 రమణారెడ్డి మాట్లాడుతూ 32 సంవత్సరాల క్రితం సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా చేరి, ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్‌గా, గజిటెడ్ హెడ్మాస్టర్‌గా, బేస్తవారిపేట ఎంఈఓగా ఉపాధ్యాయ రంగంలో సేవలందించి, నిబద్ధత, అంకిత భావంతో పనిచేసిన వ్యక్తి కాశయ్య అని తెలిపారు.